క్లుప్తంగా

కోనా వేంకటేశ్వరుడికి ప్రత్యేక పూజలు



స్వామివారికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సి.బెళగల్: మండల పరిధిలోని క్రిష్ణదొడ్డి గ్రామ కొండపై వెలసిన కోనా వేంకటేశ్వర స్వామికి శనివారం పూజారులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. భూదేవి, అలివేలిమంగమ్మ సమేత కోనా వేంకటేశ్వర స్వామిరిని భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

యువకుడు మిస్సింగ్



ముక్కర మహేష్

సి.బెళగల్: మండల పరిధిలోని కంబదహాల్ గ్రామానికి చెందిన యువకుడు తప్పిపోవడంపై తల్లిదండ్రులు శనివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ తిమ్మారెడ్డి కేసు నమోదు చేసి వివరాలను తెలిపారు. ఎస్సీ కాలనీలో నివాముండే పాపన్న కుమారుడు ముక్కర మహేష్ (22) శుక్రవారం మధ్యాహ్నం ఇంటి దగ్గరి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదన్నారు. తమ కుమారుడు బంధువుల ఊర్లకు వెళ్లాడని తల్లిదండ్రులు భావించి విచారించారు. ఎక్కడికి పోలేదని తెలుసుకున్న తండ్రి పాపన్న స్థానిక పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ రాముడు

కోడుమూరు రూరల్ : జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనుల్లోకి వచ్చే కూలీల సంఖ్యను రెండు రోజుల్లోగా పెంచకపోతే చర్యలు తప్పవని ఎంపీడీఓ రాముడు సిబ్బందిని హెచ్చరించారు. శనివారం మండలంలోని ఉపాధి సిబ్బందితో ఎంపీడీఓ రాముడు, ఏపీఓ మోదీన్‌బాషా సమావేశమయ్యారు. ఎంపీడీఓ మాట్లాడుతూ మండలంలోని చాలా గ్రామాల్లో ఉపాధి పనుల్లోకి వచ్చే కూలీల సంఖ్య రోజురోజుకు తగ్గిపోతుందన్నారు. ముఖ్యంగా వెంకటగిరి, క్రిష్ణాపురం గ్రామాల్లో మరీ అధ్వానంగా ఉందన్నారు. ప్రస్తుతం మండలంలో వెయ్యి లోపే కూలీలు వస్తున్నారని, ఈ సంఖ్యను 1,600కు పెంచాలని ఆదేశించారు.


సౌత్‌జోన్ యూనివర్సిటీ పోటీలకు ఎంపిక



క్రీడాకారుడు నరసింహులు

సి.బెళగల్: మండల పరిధిలోని కంబదహాల్ గ్రామానికి చెందిన యువకుడు నరసింహుడు సౌత్ జోన్ యూనివర్సిటీ ఫుట్ బాల్ పోటీలకు ఎంపికయ్యాడు.శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీ నిర్వహించిన అంతర్ కళాశాలల ఫుట్‌బాల్ పోటీలలో నరసింహుడు ప్రతిభ కనపరచడంతో సౌత్‌జోన్ యూనివర్సిటీ పోటీలకు ఎంపికయాడని గ్రామస్తులు తెలిపారు. త్వరలో కేరళలోని కాలికాటీ యూనివర్సిటీ నిర్వహించే సౌత్ జోన్ అంతర్ యూనివర్సిటీల ఫుట్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో నరసింహుడు పాల్గొంటారన్నారు.

అంకితభావంతో విధులు నిర్వర్తించాలి



రికార్డులనే పరిశీలిస్తున్న డీఎల్‌డీఓ రమణారెడ్డి

కల్లూరు: సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు అంకితభావంతో విధులు నిర్వర్తించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని డీఎల్‌డీఓ రమణారెడ్డి హెచ్చరించారు. కల్లూరు మండల పరిధిలోని ఎ.గోకులపాడు, పర్ల గ్రామ సచివాలయాలను శనివారం ఆయన తనిఖీ చేశారు. హాజరు పట్టిక, వివిధ రికార్డులను పరిశీలించారు. అనంతరం సిబ్బందితో నిర్వహించిన డీఎల్‌డీఓ మాట్లాడారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఉద్యోగులకు సూచించారు. కార్యాలయానికి వచ్చిన ప్రజలతో మర్యాదగా నడుచుకోవాలన్నారు. అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాలను ఆయన సందర్శించారు. పిల్లలను బాగా చూచుకోవాలని, పౌష్టికాహారం సక్రమంగా అందజేయాలని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలకు డీఎల్‌డీఓ సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగశేషాచలరెడ్డి, ఈఓఆర్డీ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



40వ వార్డులో శానిటేషన్ వర్కర్లకు చీరెలు పంపిణీ చేస్తున్న దృశ్యం



పాణ్యం: వైఎస్సార్‌సీపీ కార్యాయలం వద్ద కేక్ కట్ చేస్తున్న సద్దల సూర్యనారాయణరెడ్డి



ఓర్వకల్లు: జగనన్న జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఓర్వకల్లు : హుసేనాపురంలో కేక్ కట్ చేస్తున్న నాగతిరుపాలు



గడివేముల: వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ, వైఎస్సార్‌సీపీ నాయకులు

జననేత జన్మదినం... ఉప్పొంగిన అభిమానం

- ఘనంగా మాజీ సీఎం జగన్ పుట్టినరోజు వేడుకలు
- కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు
- ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ కేరింతలు కొట్టిన యువత



కర్నూలులోని స్వగృహంలో వైఎస్సార్‌సీపీ శ్రేణుల సమక్షంలో కేక్ కట్ చేస్తున్న నంద్యాల జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

పాణ్యం: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు పాణ్యం నియోజకవర్గంలో శనివారం ఘనంగా జరిగాయి. జననేత జన్మదిన వేడుకల్లో జనాభిమానం ఉప్పొంగింది. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. యువత ఒకరికొకరు తినిపించుకుంటూ కేరింతలు కొట్టారు. నంద్యాల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పాణ్యం నియోజకవర్గంలో జగనన్న పుట్టినరోజు వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి. కర్నూలులోని కాటసాని రాంభూపాల్‌రెడ్డి స్వగృహంలో ప్రజాప్రతినిధుల, కార్పొరేటర్లు, సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, వైఎస్సార్‌సీపీ వివిధ విభాగాల ప్రతినిధులు, కార్యకర్తల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని ఆ కాంక్షిస్తూ జగనన్నకు శుభాకాంక్షలను తెలిపారు. ఈ సందర్భంగా కాటసాని రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన సాగించిన ఘనత జగనన్నకే దక్కిందన్నారు. పెదల పెన్నిధి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలవారికి న్యాయం చేకూరిందన్నారు. మహానేత దివంగత వైఎస్సార్ బాటలో నడిచిన జగనన్న సంక్షేమ పాలన అందజేసి జననేత అయ్యారన్నారు. వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందజేసిన ఘనత మాజీ సీఎం జగనన్నకే దక్కిందని కాటసాని గుర్తు చేశారు.

■ మండల కేంద్రం పాణ్యంలోని మాజీ జెడ్పీటీసీ సద్దల సూర్యనారాయణరెడ్డి ఆధ్వర్యంలో జగనన్న పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. అలాగే మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చందమామ బాబు, కో–ఆప్షన్ సభ్యులు జాకీర్‌ఉసేన్, గౌడ్ , వడ్డుగండ్ల రాముడు, మధుసూదన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు చాంద్ బాషా, స్వామి, బాబి, ఎల్లకిట్టు, చంద్రనాయక్, టైలర్ బాషా, సురేంద్ర, జగన్, చిన్నోడు, నారాయణ ఎల్లకృష్ణయ్య, రఘవేంద్రారెడ్డి, బాలిరెడ్డి, సుమంత్‌రెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మానాయక్ తదితరులు పాల్గొన్నారు.

■ భూపనపాడు గ్రామంలో నంద్యాల జిల్లా పంచాయతీ రాజ్ విభాగం వైఎస్సార్‌పీ అధ్యక్షుడు రామలక్ష్మయ్య ఆధ్వర్యంలో జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. జగనన్న భారీ ఫ్లెక్సీ ఎదుట కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

■ మండల కేంద్రం గడివేములలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద జెడ్పీటీసీ సభ్యుడు ఆర్‌డీ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు సమక్షంలో కేక్‌కట్ చేశారు. నూతనంగా ఎంపికైన నంద్యాల జిల్లా వ్యవసాయశాఖ అధ్యక్షుడు వంగాల మహేశ్వరరెడ్డిని నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యులు ఉసేన్‌బాషా, రఘుమాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ స్థానికి కొత్త బస్టాండ్ ప్రాంతంలో బూజునూరు యువ నాయకుడు పంటా మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పలువురికి అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాలునాయక్, కో ఆప్షన్ సభ్యుడు ఉశేన్ బాషా, సర్పంచ్‌లు అంజనమ్మ, వైఎస్సార్‌సీపీ నాయకులు దేశం నాగేశ్వరరెడ్డి, రఘుమాధవరెడ్డి, నంద్యాల వెంకటేశ్వర్లు, శేషాద్రి గౌడ్, రాముడు, చిన్నన్న, శివ, రమణారెడ్డి, చంద్రశేఖరరెడ్డి, రమణ, ప్రసాద్, యువ నాయకుడు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

■ మండల కేంద్రం ఓర్వకల్లులోని దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద మాజీ సీఎం జగనన్న పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్‌కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ప్రజల వద్దకే పాలన చేసిన ఘతన మాజీ సీఎం జగనన్నకే దక్కుతుందని ఎంపీపీ తిప్పన్న పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు రంగనాథ్‌గౌడు, మీనిగ చంద్రశేఖర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, బి.చంద్రశేఖర్‌రెడ్డి, నాలింగేశ్వరరెడ్డి, సున్నాబాష, బషీర్, శివకృష్ణారెడ్డి, జల్ల కృష్ణ, మద్దిలేటి, చేట్ల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

■ మండల పరిధిలోని హుసేనాపురం గ్రామంలో నాయకులు జీకే వెంగన్న, నాతిరుపాలు, ఈశ్వరయ్య, యువరాజు ఆధ్వర్యంలో కేక్‌కట్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చాంద్ బాషా, చిన్న అయ్యన్న, రామేశ్వరరెడ్డి, గోవిందు, బొగ్గుల రంగడు, మేకల రవి, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

■ మండల పరిధిలోని ఉప్పలపాడులో వైఎస్సార్‌సీపీ నాయకులు మధు ఆధ్వర్యంలో జరిగిన జగనన్న జన్మదిన వేడకల్లో వీరశేఖరప్ప, దస్తగిరి, ఎల్లారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

–కర్నూలు అర్బన్ 40వ వార్డులో స్థానిక కార్పొరేటర్ విక్రమసింహారెడ్డి నిర్వహించిన జగనన్న జన్మదిన వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి మహిళా కార్మికులకు చీరల పంపిణీ చేశారు.

■ కర్నూలు నగర శివారులోని డాన్ బోస్కో అనాథ పిల్లల ఆశ్రమంలో అక్షయ శ్రీ ఫౌండేషన్ హెల్పింగ్ హాండ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న జన్మదినం వేడుకల్లో కాటసాని రాంభూపాల్‌రెడ్డి హాజరయ్యారు. కేక్ కట్‌చేసి పంచిపెట్టారు. అనాథ పిల్లలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ నాగార్జున, సభ్యులు విష్ణు, నందిని పాల్గొన్నారు.

బాలికల వసతి గృహానికి గ్రైండర్ అందజేత

కల్లూరు: వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా ఉలిందకొండ గ్రామానికి ఆ పార్టీ నాయకులు సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహానికి గ్రైండర్‌ను విరాళంగా అందజేశారు. అదేవిధంగా విద్యార్థినులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ముందుగా విద్యార్థినుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా నాయకులు ఏవీ రమణ, నాగేష్, బోయ రాజు, ఖాసీ మాట్లాడుతూ మాజీ సీఎం జగనన్న మనబడి నాడు–నేడు పథకం ద్వారా రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చారని గుర్తు చేశారు.



తమ్మరాజుపల్లెలో జగన్ ఫ్లెక్సీ ఎదుట వైఎస్సార్‌సీపీ నాయకులు

అంబరాన్నంటిన సంబరాలు

పాణ్యం: మండల పరిధిలోని తమ్మరాజుపల్లెలోలో మాజీ సీఎం జగన్ పుట్టినరోజు వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. వైఎస్సార్‌సీపీ శ్రేణులు, అభిమానులు ఏర్పాటు చేసిన జగనన్న ఫ్లెక్సీ ఎదుట కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వడ్డుగండ్లలో జగనన్న ఫ్లెక్సీకి పాలభిషేకం చేసి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కోడే శేషయ్య, జక్కువ క్రిష్ణన్న, శ్రీనివాసులు, సుధాకర్, మధుమూర్తి, వెంకటేష్, భోగ్యం శ్రీను, రామక్రిష్ణ పాల్గొన్నారు.



వడ్డుగండ్లలో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న అభిమానులు



కర్నూలు 40వవార్డులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, మేయర్ బీవై రామయ్య, ఇన్‌చార్జ్ డా.ఆదిమూలపు సతీష్, కుడా మాజీ చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి

పేదల పెన్నిధి జగనన్న

- ఘనంగా జగనన్న జన్మదిన వేడుకలు
- కేక్‌లు కట్ చేసి సంబరాలు చేసుకున్న వైఎస్సార్‌సీపీ నాయకులు
- 40వ వార్డులో పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ

కోడుమూరు రూరల్ : మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల పెన్నిధి అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ.మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం కర్నూలులోని 40వ వార్డులో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి, నగర మేయర్ బీవై.రామయ్య, మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జీ డా.ఆదిమూలపు సతీష్, మాజీ కేడీసీసీ చైర్మన్ విజయమనోహరి సమక్షంలో నిర్వహించిన జగనన్న జన్మదిన వేడుకల సంబరాలు అంబరాన్నంటాయి. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా 40వార్డు కార్పొరేటర్ విక్రం సింహారెడ్డి 110మంది పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం ఎస్వీ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తమ అధినేత వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన సాగించారన్నారు. జగనన్న పాలనలో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేస్తూ పాలనందించిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. మాజీ కుడా చైర్మన్ కోట్ల హర్ష, ఇంచార్జీ డా. సతీష్ మాట్లాడుతూ జగనన్న పాలనలోనే పేదలకు న్యాయం జరుగుతుందని, ప్రజలంతా మరోసారి జగనన్నను ఆశీర్వదించి ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ నెహమియ్యా, నిడ్జూరు సర్పంచ్ సంపత్, మాజీ వైస్ ఎంపీపీ ఉల్చాల వాసులు, కార్పొరేటర్ సాంబశివరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు మోహన్‌బాబు, రామకృష్ణారెడ్డి, మహేశ్వరరెడ్డి, గౌతమ్, ఆదమ్, మధు, వెంకటేష్, లక్ష్మికాంతరెడ్డి, గోపాల్, మధు, వెంకటేష్, ఎల్లరాజు, బజారి తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరులో...

వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను కోడుమూరులో ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా జరుపుకున్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రమేష్‌నాయుడు ఆధ్వర్యంలో కోడుమూరు జెడ్పీటీసీ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి, గూడూరు ఎంపీపీ సునీత కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు కృష్ణారెడ్డి, ఉపసర్పంచ్ మాదులు, వైఎస్సార్‌సీపీ నాయకులు రవికుమార్‌రెడ్డి, రాఘవేంద్ర, లింగమూర్తి, డిష్ రవి, తేనేశ్వరరెడ్డి, శివరాముడు, బోరెల్లి సోమన్న, శ్రీనివాసులు, విష్ణుదాసు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని అమడగుంట్ల గ్రామంలో మాజీ మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ భీమిరెడ్డి, నాయకులు మధుమోహన్‌రెడ్డి, బాలు, నాయుడు, హనుమంతు, తిరుమలేష్, చాంద్‌బాషా తదితరులు జగనన్న జన్మదినం సందర్భంగా కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

గూడూరులో...

జగనన్న జన్మదిన వేడుకలను పురస్కరించుకుని శనివారం గూడూరులో మున్సిపల్ చైర్మన్ జులపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ అస్లామ్, లక్ష్మన్న, కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. అంతకుముందు వారు దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు కిషోర్, నందకిషోర్, ఖలీల్, కో ఆప్షన్ మెంబర్ మదార్, సర్పంచ్ రామాంజినేయులు, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు గిడ్డయ్య, రంగడు, సత్యాలు, వలి, హబీబ్, శివ, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

సి.బెళగల్‌లో...

సి.బెళగల్ మండలంలో శనివారం మాజీ సీఎం జగనన్న జన్మదన వేడకులు ఘనంగా జరిగాయి. ముందుగా మండల కన్వీనర్ సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మహానేత వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్‌ను నాయకులు, కార్యకర్తలు సమక్షంలో ఎంపీపీ బొంతల మునెప్ప, జేసీఎస్ మండల కన్వీనర్ సీబీ తులసిరెడ్డి, ప్రజా ప్రతినిధులు కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో సింగిల్‌ండో మాజీ అధ్యక్షుడు సీబీ గోవిందరెడ్డి, సర్పంచ్ పాండురంగన్న, వైఎస్సార్‌సీపీ నాయకులు నరసింహుడు, మహానంది, మద్దిలేటి, వెంకటేష్, గోపా ల్, రామకృష్ణ, హారున్‌రషీద్, పులిరాజు, రాజశేఖర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి, ప్రకాష్ ఆచారి, రంగారెడ్డి, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ ఎస్ఎం. బాషా తదితరులు పాల్గొన్నారు.



పాణ్యం: భూపనపాడులో జగనన్న జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు



ఉలిందకొండ ఎస్సీ బాలికల వసతి గృహానికి గ్రైండర్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కోడుమూరు: కేక్ కట్ చేస్తున్న జెడ్పీటీసీ రఘునాథ్‌రెడ్డి, గూడూరు ఎంపీపీ సునీత



గూడూరు: కేక్ కట్ చేస్తున్న చైర్మన్ జులుపాల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్లు పీఎన్ అస్లామ్, లక్ష్మన్న



సి.బెళగల్: కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ రుసుం వసులు



కమిషనర్ వినతి పత్రమిస్తున్న సుదర్శన్‌రెడ్డి

కల్లూరు: నగర పరిధిలోని గుత్తి రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి కింద మున్సిపలిటీ అధికారులు ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలములో నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ వాహనదారుల నుంచి రుసుం వసూలు చేస్తున్నారని 29వ వార్డు కార్పొరేటర్ సుదర్శన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం కార్పొరేటర్ సుదర్శన్‌రెడ్డి, వ్యాపారస్తులతో కలసి మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవీంద్రబాబుకు వినతి పత్రమిచ్చారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ పార్కింగ్ దక్కించుకున్న గుత్తేదారు కర్నూలు నగరపాలక సంస్థ ఇచ్చిన షరతులను అతిక్రమిస్తున్నారన్నారు. స్కూటర్ స్టాండ్, కారు పార్కింగ్ మాత్రమే ఉపయోగించుకోవాల్సి ఉందని, అయితే గుత్తేదారుడు అదే స్థలంలో రేకుల కంటైనర్ వేసి హోటల్ నిర్వహిస్తున్నారన్నారు.

ప్రశాంత జీవనం గడపాలి



పెద్దబోయగేరి వాసులతో మాట్లాడుతున్న ఎస్ఐ శ్రీనివాసులు

కోడుమూరు రూరల్ : ప్రతిఒక్కరూ ప్రశాంత జీవనం గడపాలని, పిల్లలను బాగా చదివించాలని కోడుమూరు ఎస్ఐ శ్రీనివాసులు సూచించారు. మండల కేంద్రం కోడుమూరులోని పెద్ద బోయగేరిలో శనివారం ఎస్ఐ పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులతో సమావేశమైన ఎస్ఐ గొడవలకు దూరంగా ఉండాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తినప్పుడు సామరస్యంగా పరిష్కరించుకోవాలే తప్పా గొడవలకు పాల్పడకూడదని చెప్పారు. ఒక్కోసారి చిన్న ఘర్షణలే పెద్దవిగామారి కుటుంబాలను ఛిన్నాభిన్నం చేస్తాయని, పిల్లల భవిష్యత్‌ను పాడు చేస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాలనీ పెద్దలు దూరపు దృష్టితో ఆలోచించాలని, సమస్యలు వచ్చినప్పుడు అక్కడికక్కడే పరిష్కరించాలని సూచించారు. ఇరువర్గాలు సమ్మతించకపోతే పోలీసుల దృష్టికి తీసుకొస్తే తాము పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అసాంఘిక చర్యలకు పాల్పడినా, అలజడులు సృష్టించినా కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్ఐ హెచ్చరించారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గౌరు చరిత

ఓర్వకల్లు: స్థానిక మండల పరిషత్ సమావేశ భవనంలో శనివారం జరిగిన సర్వసభ్య సమావేశం సాదాసీదాగా సాగింది. ఎంపీపీ తిప్పన్న అధ్యక్షతన నిర్వంచిన సమావేశానికి ఎమ్మెల్యే గౌరు చరితతో పాటు, జెడ్పీటీసీ సభ్యుడు రంగనాథ్‌గౌడు, ఎంపీడీఓ శ్రీనివాసులు, వివిధ అధికారులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు హాజరయ్యారు. లొద్దిపల్లె గ్రామంలో ఎస్సీలకు సామూహిక మరుగుదొడ్డిలేక మహిళలు తీవ్ర అసౌకర్యాలకు గురవుతున్నారని సర్పంచ్ పుష్పమ్మ సభ దృష్టికి తీసుకొచ్చారు. పొలాల రస్తాను కంపచెట్లు కప్పేశాయని, తొలగింపు చర్యలు తీసుకోవాలని అధికారులను మీదివేముల ఎంపీటీసీ సభ్యులు పద్మనాభరెడ్డి కోరారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని సూచించారు.

అమిత్‌షాను పదవి నుంచి తొలగించాలి



పాణ్యంలో అంబేద్కర్ చిత్రపటాలతో రాస్తారోకో చేస్తున నాయకులు

పాణ్యం: బీఆర్ అంబేద్కర్‌ను కించపరుస్తూ మాట్లాడిన అమిత్‌షాను మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రం పాణ్యంలో ప్రజాసంఘాలు నిరసన తెలిపాయి. బస్టాండ్‌లో అంబేద్కర్ చిత్రపటాలను పట్టుకుని నాయకులు రాస్తారోకో చేశారు. అమిత్‌షాకు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. కార్యక్రమంలో సీపీఐ న్యూడెమోక్రసీ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్‌కుమార్, ఆల్‌ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నంద్యాల జిల్లా అధ్యక్షుడు వనం వెంకటాద్రి, ఎస్ఎఫ్ఐ నంద్యాల జిల్లా అధ్యక్షుడు రాజా, ఎన్ఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్, నంద్యాల జిల్లా సమాజ్‌వాది అధ్యక్షుడు పెరుగు శివక్రిష్ణాయాదవ్, నాయకులు సతీష్, నాగరాజు, రంగా, గిరి, చంద్ర, గోవిందు, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

పోలకల్‌లో రెవెన్యూ సదస్సు

సి.బెళగల్: మండల పరిధిలోని పోలకల్‌లో శనివారం తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో తహసీల్దార్ రైతుల నుంచి వినతులు స్వీకరించారు. తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో రెవెన్యూ సదస్సులు ముగిశాయన్నారు. సదస్సులో అందజేసిన ప్రతి సమస్యకు పరిష్కారం చూపుతామని తెలిపారు.